కర్నూలు । నంద్యాల వార్త

22 జూలై, 2024 సోమవారం పేజీలు 4

## శ్రీగిరిలో వైభవంగా..
## పల్లకీ సేవ..!



శ్రీశైలంప్రాజెక్టు, జూలై20, ప్రభాతవార్త

లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యా ణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోప చారపూజలు జరిపించబడ్డాయి.

## శ్రీశైలం రిజర్వయర్‌కు..
# పెరిగిన నీటి ఉద్ధృతి
### : ఇన్‌ఫ్లోగా 1,14,645 క్యూసెక్కుల వరద నీరు

**శ్రీశైలంప్రాజేక్టు, జులై21, ప్రభాతావార్త :**

శ్రీశైలం రిజర్వయర్‌కు వరద నీటి ఉద్ధృతి పెరిగింది. ఈక్రమంలోనే ఎగువన ఉన్నా జూరాల ప్రాజెక్టులో క్రస్ట్‌గేట్లను తెరచి స్పిల్‌వే గుండా 84,238 క్యూసెక్కుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి ద్వారా 30,407 క్యూసెక్కుల నీరు మొత్తం 1,14,645 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం డ్యాంకు వచ్చినురుతుంది. నీటి ప్రవాహ వేగం పెరగడంతో రిజర్వయర్ జలకళను సంతరించుకుంది కాగా ఆదివారం సాయంత్రం 6గంటల సమయానికి శ్రీశైలం డ్యాం నీటిమట్టం 822.05 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామార్థ్యం 42.7386 టియంసిలుగా నమొదు అయింది. జలశయంకు వచ్చిచేరుతున్న నీటి నిల్వలను జలవనరులశాఖ అధికారులు అంచన వేస్తు అప్రమత్తంగా ఉన్నారు. ఈక్రమంలోనే ఆదివారం సాయంత్రం సమయానికి మాత్రం రెండు జలవిధ్యుత్ కే ంద్రాల్లో ఎటువంటి ఉత్పత్తిని జేన్‌కో అధికారుల కొనసాగించడం లేదు.



# సంప్రదాయబద్ధంగా.. శాకంభరీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, జులై21, ప్రభాతవార్త**

ఆషాఢపౌర్ణమి పురస్కరించుకోని ఆదివారంనాడు శ్రీశైలక్షేత్రంలో శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారికి శాకంభరీ ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ ఉత్సవాన్ని పుర్కరించుకోని ఆకుకూరలు, కూర గాయలు, వివిధ రకాల ఫలాలతో శ్రీభ్రమ రాంభదేవి వారిమూలమూర్తికి, ఉత్వ మూర్తికి, ఆలయప్రాంగణంలోని రాజరాజేశ్వరి అమ్మవారికి, అన్నపూర్ణదేవి అమ్మవారికి, గ్రామ దేవత అంకాలమ్మ అమ్మవారికి శాకఅంకరణ, ఉత ్సవసంబంది పూజాదికాలు నిర్వహించ బడ్డాయి. ఉత్సవంలో బాగంగానే అమ్మవారి ఆలయప్రాంగణాన్ని పలురకాల ఆకుకూరలు, కూరగాయలతో అలంకరించడం జరిగింది. కాగా ఈ ఉత్సవంలో భాగంగా ఆగమశాస్త్రానుసారంగా శ్రీభ్రమరాంబాదేవివారికి ఉత్సవ సంబందిత





పూజాదికాలు జరిపించబడ్డాయి. కార్యక్రమంలో ముందుగా అర్చకస్వాములు, వేదపండింతులు లోకకల్యాణాన్నికాంక్షిస్తూ ఉత్సవ సంకల్పాన్ని పఠించారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండి రాష్ట్రం, దేశం సుబిక్షంగా ఉండాలని, అతివృష్టి, అనావృష్టి నివారించబడాలని, అగ్నిప్రమాదాలు, వాహనప్రమాదాలు మొదలైనవి నిరోదించబడాలని, జనులందరు సుఖసంతోషాలతో ఉండాలని ఈ సంకల్పంలో చెప్పబడింది. తరువాత ఉత్సవాలు నిర్వఘ్నంగా జరిగేందుకు మహగణపతి పూజ జరిపించబడింది. ఉత్సవంలో భాగంగానే శాకంభరీగా అలంకరించబడిన అమ్మవారి ఉత్సవమూర్తికి కూడా విశేషంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి. ఈ సందర్భంలోనే జగన్మాత తన నుండి వివిద రకాల ఆకుకూరలు, కూరగాయలు, ఫలాలు మొదలైన శాకాలను సృష్టించి క్షామాన్ని నివారించింది. ఆ విధంగా అవతరించిన అమ్మవారి స్వరూపమే శాకంభరీదేవి. కాగా ఆషాడపౌర్ణమిరోజున అమ్మవారిని శాకాలతో అర్పించడం వలన అతివృష్టి, అనావృష్టి, నివారించబడి, సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పాడిపంటలు బాగా పండుతాయని, కరువుకాటాకాలు నివారించబడు తాయని పురాణాలు చెబుతున్నాయి. అందుకే లోకకల్యాణాన్నికాంక్షిస్తూ ప్రతిసంవత్సరం ఆగమ శాస్త్రోక్తంగా అమ్మవారికి ఈ కైంకర్యాన్ని జరిపించడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో అర్చకస్వాములు, వేదపండింతులు, సహాయ కార్యనిర్వహణాదికారి జి.స్వాములు, పర్యవేక్షకులు అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.



## పుల్లగుమ్మిలో అప్పుల బాధతో..
# రైతు ఆత్మహత్య
### - దాదాపు రూ.7లక్షల దాకా అప్పులు..

**వెల్దుర్తి, జులై21, ప్రభాతవార్త**



అప్పుల బాధతో ఓ రైతు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని పుల్లగుమ్మి గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబసభ్యుల వివరాల మేరకు గ్రామానికి చెందిన వడ్డె అడ్డ మద్దిలేటి తనకున్న 2 ఎకరాల పొలంతో పాటు మరో 2 ఎకరాలు కౌలుకు భూమి తీసుకొని వ్యవసాయం చేసూ ్త కుటుంబసభ్యులను పోషిస్తూ జీవనం సాగిసు ్తన్నాడు. అయితే సకాలంలో వర్షాలు కురవక, పంటలు పండక పంటకోసం తెచ్చిన అప్పులు దాదాపుగా రూ. 7లక్షలకు చేరుకున్నాయి. ఈ అప్పులు ఎలా తీర్చాలో అంటూ పదేపదే కుటుంబసభ్యులకు చెప్తూ బాధపడేవాడని తెలిసింది. అయితే ఆదివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో వడ్డె అడ్డ మద్దిలేటి(48)ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పొలం పనులు పూర్తయ్యాక ఇంటికి వచ్చిన కుటుంబసభ్యులకు ఈ విషాద సంఘటన కనిపించడంతో వారు కన్నీరు మున్నీరయ్యారు. ఇతనికి భార్య నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామనాయకులు నాగేశ్వరరెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం నుంచి తగు ఆర్థికసహాయం అందేలా చూస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ సంఘటనపై వెల్దుర్తి ఎస్సై సునీల్‌కుమార్ కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించారు.

## అప్పుల బాధ భరించలేక..
## రైతు ఆత్మహత్య..
### –కె.తిమ్మాపురంలో విషాదం

**ఎమ్మిగనూరు క్రైం జూలై, 21 ప్రభాతవార్తః**

ఎమ్మిగనూరు మండల పరిధిలోని కె.తిమ్మాపురం గ్రామానికి చెందిన బోయ గుడిసె రంగన్న (39) అనే రైతు అప్పుల బాధ భరించలేక ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. కె.తిమ్మాపురం గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. బిజి.కిష్టన్న, బిజి.లక్ష్మి దంపతుల కుమారుడైన బోయ గుడిసె రంగన్నకు 2 ఎకరాలు స్వంత భూమితో పాటు మరో 5 ఎకరాలు కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. సరైన పంటలు పండక, పండిన పంటకు గిట్టుబాటు ధర లేక వ్యవసాయ పెట్టబడికి చేసిన అప్పులు తీర్చలేక మనోవేదనకు గురై శనివారం రాత్రి సమయంలో పోలంలో పురుగులు మందు తాగి ఆపమారక స్థితిలో పడి ఉన్నాడు. గ్రామస్థులు గమనించి ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువచ్చారు. మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లడం జరిగింది. ఆదివారం రైతు బోయ గుడిసె రంగన్న చికిత్స పొందుతూ పరిస్థితి అత్యంత విషమంగా మారడంతో కోలుకోలేక తుది శ్వాస విడిచాడు. మృతుడికి భార్య లక్ష్మితో పాటు కుమారుడు జానకి రాముడు, కుమార్తె మంజుల ఉన్నారు. అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్న బిజి.రంగన్న రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కె.తిమ్మాపురం గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ సంఘటనపై ఎమ్మిగనూరు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# త్యాగరాజులకే.. తొలి అవకాశం..!

- నామినేటెడ్ పదవుల నిరీక్షణలో ఆశావహులు
- వందల్లో పదవులు.. వేలల్లో నాయకులు



**నంద్యాల విద్యా, జూలై 21, ప్రభాతవార్తః**

ఉమ్మడి కూటమి అధికారంలోకి వచ్చి 50 రోజులు కావస్తున్న సందర్భంగా నామినేటెడ్ పదవులు భర్తీకి అదిష్టానం కసరత్తు ప్రారంభిస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో నామినేటెడ్ పదవుల లిస్టు ఖరారుకు కసరత్తు ప్రారంభమయింది. నామినేటెడ్ పదవులు వందల్లో ఉండగా వేలల్లో ఆశావహులు ఉన్నారు. ఐదు సంవత ్సరాల నిరీక్షణ తరువాత నామినేటెడ్ పదువుల ఎంపికకు అధినేత మనసులో ఏముంది....యువనేత అండదండలు ఏవరికి...ఎన్నికల ముందు ఇచ్చిన హామిలు నేరువేరుస్తారా....కష్టపడిపనిచేసిన వారిని అందలం ఎక్కిస్తారా...ఏవరు నామినేటెడ్ పదవులు దక్కించుకోబోతున్నారో అన్న మీమాంస కార్యకర్తల్లో నెలకొంది. ముఖ్యమైన ఆలయాలతో పాటు 25 ప్రధాన కార్పొరేషన్ ఛైర్మన్ల భర్తీతో పాటు దాదాపు వందకు పైగా కార్పొరేషన్ ఛైర్మన్ పదవులతో పాటు టిటిడి ఛైర్మన్, శ్రీశైలం, శ్రీకళాహస్తి, విజయవాడ కనకదుర్గమ్మ ప్రధాన ఆలయాలకు ఛైర్మన్లను నియమించాల్సి ఉంటుంది. వీటితో పాటు అయా కార్పొరేషన్లు, ఆలయాల్లో డైరెక్టరు పదవులు ఉంటాయి. జిల్లాస్థాయిలో చాల పదవులను కులానికి ఒక కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఉంటాయి. నామినేటెడ్ పదవుల్లో మిత్రపక్షాలైన జనసేన, బిజెపిలకు కూడ కొన్ని ఇవ్వాల్సి ఉన్నందున టిడిపి కోటా పదవుల్లో తీవ్ర పోటీ నెలకొంది. గత ఐదు సంవత ్సరాలుగా ఇబ్బందులు పడ్డ వారికి ఇచ్చేందుకు చంద్రబాబు కొత్త పంథా అనుసరిస్తున్నట్లు సమాచారం. గత ఐదు సంవత్సరాలు వైసీపీ పార్టీ ద్వారా అనేక కష్టాలు ఇబ్బందులు ఎదుర్కొన్న నేతలను పరిగణలోకి తీసుకుంటున్నారు. లోకేష్ పాదయాత్రలో పోలీస్ కేసులు ఎదుర్కొన్న నేతలకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇస్తామని హామి ఇచ్చారు. ఎన్ని ఎక్కువ కేసులు ఉంటే అంత మంచి పదవిని ఇస్తామని లోకేష్ పేర్కొన్నారు. యువనేతతో పాటు అధినేత కూడ పలువురికి పలు హామిలు ఇచ్చారు. ఎన్నికల్లో సీటు త్యాగం చేసిన త్యాగరాజులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆలోచిస్తున్నారు. ముందుగా వీరికి ప్రాధాన్యం ఇవ్వాలని సిఎం నిర్ణయించినట్లు సమాచారం. ఐదేళ్ళుగా నియోజకవర్గాల్లో కష్టపడిన నేతలు ఎందరో చివరి నిమిషంలో టిక్కెట్ వేరేవారికి ఇవ్వడంతో తప్పుకున్నారు. వారిలో ఉమ్మడి కర్నూలు, నంద్యాలకు చెందిన చాల నాయకులు ఉన్నారు. నంద్యాల జిల్లాలో ఎమ్మెల్సీ పదవులతో పాటు నామినేటెడ్ పదవులు ఆశిస్తున్నవారి సంఖ్య అధికంగా ఉంది. వారిలో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి, వెదుర్ల రామచంద్రారావు, దూదేకుల ఫెడరేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డా.బాబన్‌తో పాటు దీబగుంట్లకు చెందిన ఇస్కపల్లె ఈశ్వర్‌రెడ్డి, నంద్యాల పార్లమెంటు సమన్వయకర్తగా పనిచేసిన మాంఢ్ర శివానందరెడ్డి, చింతల సుబ్బరాయుడుతో పాటు చాల మంది రంగంలో ఉన్నారు. వీరిలో ఏవరికి పదవులు దక్కనున్నాయో, మంత్రుల ఆశీస్సులు ఏవరికి ఉన్నాయో వారు ఏవరిని రికమెండ్ చేస్తారో వేచిచూడాల్సిందే.

# టోల్ చెల్లించారా.. ప్రయాణంలో ఇబ్బందులా..
# 1033కి కాల్ చేయండి వెంటనే సహాయం




**నంద్యాల విద్య , జూలై 20, ప్రభాతవార్తః**

జాతీయ రహదారిపై ప్రయాణించే ప్రతి ఒక్క వాహనదారుడు టోల్‌గేట్ చెలి ్లంచడం పరిపాటి. టోల్ చెల్లించిన వెంటనే ఆ సంస్థ కొన్ని విధులు బాధ్యతలు చేయాల్సి ఉంటుంది. టోల్‌గేట్ రసీదు భద్రంగా దాచుకోవాలి దాని వల్ల అనేక ప్రయోజనాలున్నాయి. ఎక్స్‌ప్రెస్ హైవేలో మీకారులో పెట్రోల్, లేదా బ్యాటరీ అయిపోతే దానికి టోల్ వసూలు చేసే సంస్థ పూర్తిచేయాల్సిన బాధ్యత వారిపై ఉంటుంది. వాహనదారులు 1033కి కాల్‌చేయాలి. పదినిమిషాల్లో సహాయం చేస్తారు. 5 నుంచి 10 లీటర్ల పెట్రోల్ ఉచితంగా పొందుతారు. కారు ఫంక్షర్ అయినప్పటికి సహాయం కోసం ఈ నంబరును సంప్రదించారు. కారులో ఏవరికైనా ప్రమాదాలు జరిగిన ప్పుడు, ఏవరైనా అకస్మాతుగా అస్వస్థతకు గురైనా ఆ వ్యక్తిని ఆసుపత్రికి తరలించాలంచే అంబు లెన్స్ సమకూర్చేబాధ్యత టోల్‌గేట్ కంపెనీ తీసుకుంటుంది. టోల్‌రోడ్డులో ప్రయాణిస్తున్నప్పుడు కారు ఆకస్మాత్తుగా అగిపోయినా కూడ టోల్ నంబరుకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చు. ఈటోల్‌గేట్ యొక్క ప్రయోజనాలు అందరు ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని రసీదును భద్రపరచు కోవడంతో ప్రతి వాహనదారుడు జాగ్రత్త వహించాల్సి ఉంది.

## ఘనంగా ఆషాఢ శుద్ధపూర్ణిమ వేడుకలు
- మృత్తికకు ప్రత్యేక పూజలు నిర్వహణ
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**మంత్రాలయం, జూలై 21, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో ఆషాఢ శుద్ధపూర్ణిమ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో



ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా మృత్తిక సంగ్రహణ మహోత ్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా పీఠాధిపతి శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తులసివనంలోని మృత్తికనుతీసుకొని తుంగభద్రనది మీదుగా శ్రీమఠంలోకి సువర్ణ పల్లకిలో అశేష భక్తులమధ్య తీసుకువచ్చారు. అనంతరం విశేష పూజలు నిర్వహించి తరలివచ్చిన భక్తులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పండితకేసరి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత రాజా ఎస్ గిరియాచార్, ఏఏఓ మాధవశెట్టి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, మేనేజర్లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్‌జోషి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆదోనిలో పెట్టుబడులు పెట్టండి
### - ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి



**ఆదోని, జూలై 21, ప్రభాతవార్త :** ఆదోనిలో అన్నిరంగాల్లో పెట్టుబడులు పెట్టాలని పెట్టుబడిదారులను, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వ్యాపారస్తులను ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి కోరారు. ఆదివారం ఎమ్మిగనూరు బైపాస్ రోడ్డు నందు శ్రీ వినాయక గ్రానైట్స్‌ను ఎమ్మెల్యే రిబ్బన్‌కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ఆదోనిలో వ్యాపారస్తులు పెట్టుబడి పెట్టడం కారణంగా ఇక్కడున్నటువంటి నిరుద్యోగులు రోజు పని చేసుకునే కూలీలకు ఉపాధి దొరుకుతుందని తద్వారా పేద నిరుపేద కుటుంబాలకు న్యాయం జరగడమే కాకుండ ఆదోని అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. వ్యాపారాలలో పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారులు ఎక్కడ ఉన్నా ఆదోనిలో వచ్చి పెట్టుబడులు పెట్టాలని మేము స్వాగతిస్తామని అన్నారు.

# నేటి నుండి అన్ని పాఠశాలల్లో శిక్షా సప్తాహ్ కార్యక్రమం నిర్వహించాలి

– ఎన్ఈపి నాల్గవ వార్షికోత్సవం

నంద్యాల విద్య, జూలై 21, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం అదేశాల మేరకు జాతీయ విద్యావిధానం నాల్గవ వార్షికోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో నేటి నుంచి 28వ తేది వరకు శిక్షా సప్తాహ్ కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఉత్తర్వులు జారీచేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కొండా సుధాకర్‌రెడ్డి తెలిపారు. 22న ఉపాధ్యాయులు స్థానిక వనరులతో బోధన అభ్యససామాగ్రి తయారు చేసి ప్రదర్శించాలి. 23న పునాది సంఖ్యాశాస్త్రం నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమాలను భాగస్వామ్యం కల్పించాలి. 24న విద్యార్థులతో క్రీడలు, శారీరక సౌష్టవం ప్రాముఖ్యతను తెలియజేసేందుకు క్రీడాపోటీలను నిర్వహించడం. 25న విద్యార్థుల్లో భిన్నత్వంలో ఏకత్వం కల్పించేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలి. 26న సాంకేతిక నైపుణ్యాల దినోత్సవం కార్య క్రమంలో భాగంగా డిజిటల్ కార్యక్రమాలను విద్యార్థుల్లో నైపుణ్యాలను ప్రదర్శించాలి. 27న పర్యావరణ పరిరక్షణ సంకల్పయాత్ర కృత్యాలు కార్యక్రమంలో ఏకో క్లబ్ల ఏర్పాటు, అమ్మపేరుతో అమ్మతో కలిసి మొక్కలు నాటి అమ్మకు అంకితం కార్యక్రమం కింద ప్రతిఒక్కరు 35 మొక్కలు తల్లి బిడ్డలతో కలిసి నాటించాలి. 28న సామాజిక భాగస్వామ్య దినోత్సవంలో భాగంగా తల్లిదండ్రుల కమిటీలు, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం విద్యార్థిని విద్యార్థులతో సంహపంక్తి భోజన కార్యక్రమం పాఠశాల అవరణలో నిర్వహించడం చేయాలి. ఈకార్యక్రమాలకు సంబంధించి కార్యనిర్వహణ అమలుచేసే విధి విధానాలకు జిల్లాలోని అధికారులు, మండలస్థాయి అధికారులు హెచ్ఎంల ద్వారా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సూచించారు.

## కోడుమూరులో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**కోడుమూరు,జులై 21, ప్రభాతవార్త :** కోడుమూరు మండలంలో ఆయా గ్రామాలల్లో వెలసిన షిర్డీ సాయినాథుని సన్నిధిలో ఆదివారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి రాత్రి వరకు సాయి బాబ మందిరాలల్లో సాయి భక్తుల తాకిడితో ఆ ప్రాంతమంతా కిటకిటలాడాయి. ఈ వేడుకల సందర్భంగా సాయి భక్త బృందం గత రెండు రోజుల నుంచి సాయి మందిరాలను సర్వాంగ సుందర ంగా తీర్చి దిద్దారు. అంతే గాక అందమైన రంగు రంగుల విద్యుత్ ద్వీపాలతో ప్రత్యేక ఆకర్శనగా అలంకరించారు. మండలంలోని ప్యాలకుర్తి గ్రామ సమీపాన వెలసిన సాయి మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు ఎంతో వైభవంగా సాగాయి. జిల్లా టిఎన్టియుసి ప్రధనాకార్యదర్శి బడెసా గౌడ్ కుటుంబ సమ్మేతంగా సాయి బాబ మందిరానికి వచ్చి భక్తి శ్రద్దలతో పూజలు గావించారు. కోరిన వెంటనే కోరికలు తీర్చే శ్రీ సాయి నాథుని కరుణ కోసం భక్తులు ఆట పాటలతో నృత్యాలు చేశారు. ఇక్కడకు వచ్చే భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ వేడుకల సందర్భంగా అన్ని వర్గాల ప్రజలు సాయి నాథుని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు గావించారు. కోడుమూరులో వెలసిన శ్రీ సాయి బాబ ఆలయంలో కూడా గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి.

## శాకాంబరి అలంకరణలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారు



**బేతంచెర్ల, జూలై 21, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి, శ్రీ మహాలక్ష్మి సమేత క్షేత్రంలో ఆషాఢ పౌర్ణమి సందర్భంగా శాకాంబరి అలంకరణలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారు వివిధ కూరగాయలు, ఆకుకూరలతో కూడిన అలంకరణలో భక్తులకు దర్శనమివ్వడంతో తన్మయులయ్యారు. అలాగే వ్యాసపూర్ణిమా సందర్భంగా వ్యాసులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి 1008 పూర్ణములతో సహస్రనామాలతో అర్చన చేయడం జరిగింది. అలాగే కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపకమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి రామాంజనేయులు, వేదపండితులు, అర్చకులు, భక్తులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భక్తితో గురుపౌర్ణమి



**కొత్తపల్లి, జూలై 21, ప్రభాతవార్త:** కొత్తపల్లి మండలంలోని ఎదురుపాడు, గువ్వలకుంట్ల గ్రామాల్లో వెలసిన సాయిబాబా ఆలయంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు భక్తులు భక్తితో నిర్వహించారు. ఆలయ అర్చకులు విగ్రహానికి పాలాభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చన, విశేష అలంకరణ, మంగళహారతి వంటి విశేషపూజలు నిర్వహించారు. గ్రామస్థులు మండలంలోని అయా గ్రామాల నుంచి భక్తులు బాబాను దర్శించుకొని పూజాక్రతువులు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



**కోవెలకుంట్ల, జూలై 21,ప్రభాతవార్త**

కోవెలకుంట్ల పట్టణంలోని గరుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్ణహించారు. పట్టణ చివారులో ఉన్న సాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణమి వేడుకలు ఉదయంయ 6గంటల నుండి సాయంత్రము 5గంటల వరకు నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ మార్కెట్ యాడు చైర్మన్ గడ్డం నాగేశ్వరరెడ్డి సేవలు ఎనలేనివి. భక్తుల సౌకర్యార్థము పట్టణంలోని దేవాలయం వరకు ఉచిత సౌకర్యము ఏర్పాటు చేసి భక్తులకు స్వామి దర్శణము కలగించారు. ఈ వేడుకుల్లో అదిక సంఖ్యంలో మహిళా భక్తులు పాల్గొన్నారు. అదివారము కావడముతో ఉద్యోగులు అదిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు అయ్యారు. మద్యహ్నాము భక్తులకు అన్నదా కార్యక్రమం నిర్వహించారు.

## పాముకాటుతో వ్యక్తి మృతి



**బేతంచెర్ల, జూలై 21, ప్రభాతవార్త:** పట్టణంలోని హనుమాన్‌నగర్ కాలనీకి చెందిన బిజ్జన్నగారి భూపాల్ నాయుడు(50) అనే వ్యక్తి పాముకాటుతో మృతి చెందాడు. శనివారం రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా అర్థరాత్రి పాము కాటేసింది. ఇది గమనించిన బాధితుడు కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో హుటాహుటినా కర్నూలుకు తరలించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతుడికి భార్య ప్రమీలతోపాటు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

– కన్నుల పండుగగా సద్గురు సాయినాథ్ మహారాజ్‌కి హారతి సేవలు

**గడివేముల, జూలై21, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన గడివేములలోని సాయిబాబా మందిరంలో క్రోధి నామ సంవత్సరం ఆషాఢ మాస శుక్ల పౌర్ణమి ఆదివారంనాడు గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. వేకువజామున 5 గంటలకు స్వామివారికి మేలుకొలుపు, కాకడ హారతి, పంచామృతాభిషేకం, ఉదయం 7 గంటలకు మహా మంగళహారతి తీర్థ ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు విశేషంగా పాల్గొని సాయిబాబాకు కాయ, కర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు బాబావారి సత్సంగం చెప్పారు. అనంతరం మధ్యాహ్నం హారతి ఇచ్చి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 6;30 గంటలకు సాయంకాల హారతి ఇచ్చి రాత్రి 9 గంటలకు సేజ్ హారతి ఇచ్చి పవళింపు సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని బఘ్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**బేతంచెర్ల, జూలై 21, ప్రభాతవార్త:** పట్టణ సమీపంలోని కర్నూలు రహదారిలో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా మందిరం నందు, నంద్యాల రహదారిలో వెలసిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి పిరమిడ్ ధ్యాన కేంద్రం నందు ఆదివారం ఘనంగా గురుపౌర్ణమి వేడుకలను నిర్వహించడం జరిగింది. అలాగే పిరమిడ్ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించుకున్నారు. భక్తులు తెల్లవారుజాము నుంచే సాయిబాబాను దర్శించుకుని అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్న హారతి, సాయంకాలం హారతులను నిర్వహించడం జరిగింది. ప్రత్యేక పల్లకిసేవ నిర్వహించారు. స్వామి వారి నిజపాద దర్శనం చేసుకున్నారు. వీరబ్రహ్మేంద్రస్వామి పిరమిడ్ నందు మాస్టర్లు శ్వాస మీద ధ్యాసను గురించి వివరించడం జరిగింది. ప్రతిఒక్కరు అహింస విధానాన్ని పాటించడం ద్వారా అన్ని రకాలుగా ఆరోగ్యవంతులుగా ఉంటారని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు పట్టణంలో ఘనంగా గురు పౌర్ణమి మహోత్సవ వేడుకలు.

: వేల సంఖ్యలో తరలి వచ్చిన సాయి బాబ భక్తులు.
: అర్బన్ సి ఐ లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో పర్యవేక్షణ.
: అంగరంగ వై భావంగా మహోత్సవ వూరేగింపు.
: భక్తా దులకు మౌళిక సదుపాయాలు కల్పించిన ఆలయ కమిటీ బృందం.



**ఆత్మకూరు,జులై,21,ప్రభాతవార్త.**



గురుపౌర్ణమి మహోత్సవ వేడుకలను ఆదివారం ఆత్మకూరు పట్టణంలో సాయిబాబా దేవస్థానంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తా దులు వేల సంఖ్యలో తరలి వచ్చి భక్తి శ్రద్ధలతో తమ మొక్కుబడులు తీర్చుకున్నారు.సాయంత్రం 4 గంటల నుండి భక్తులకు దర్శన భాగ్యం కల్పించేందుకు సాయి బాబా ను రథం ,పల్లకిలో భాజా భజంత్రీలు, తో వూరేగింపు గా తరలి వెళ్లారు.సాయిబాబా సేవలో పాల్గొనేందుకు పలువురు ప్రముఖులు తెలుగుదేశం పార్టీ పట్టణం అధ్యక్షుడు జెట్టి వేణుగోపాల్, మండలాధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డి, ఇంది రేశ్వరం యువ నాయకుడు సొంప ల్లి వెంకట రావు,సిద్దపల్లి రమణా రెడ్డి తో పాటు పలువురు యువకులు వరకవి నాగరాజు, రమణారెడ్డి, ఆలయ బృందం కమిటీ సభ్యులు ఎల్. ఐ సి డెవలప్ మెంట్ రిటైర్డ్ అధికారి సూర్య నారాయణ, రామ మూర్తి,గంజి రాజ శేఖర్,శ్రీనివాస్ గౌడ్,భగవాన్ రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి నారాయణ విద్యా విహార విద్యార్థుల ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఆత్మకూరు అర్బన్ సి ఐ లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ఊరేగింపును విజయవంతంగా ముందుకు కొనసాగించారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తాదు లకు ప్రత్యేక అలంకరణలో షిర్డీ సాయిబాబా దర్శన భాగ్యము కల్పించారు.భక్తులు భక్తి. శ్రద్ధలతో పూజలు నిర్వహిం చారు. వచ్చిన భక్తులకు అన్నీ విధాలుగా సౌకర్యాలు కల్పించారు.



## నిందితులను కఠినంగా శిక్షించాలి

–పాములపాడులో ప్రజాసంఘాల నిరసన



**పాములపాడు, జూలై 21, ప్రభాతవార్త:** పాములపాడు శివారులో చాకలి లింగస్వామిని దారుణంగా చంపిన నిందితులను వెంటనే అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లెల శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ స్వాములు, మాల మహానాడు జిల్లా నాయకులు అంకన్నలు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రమైన పాములపాడులోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఎదుట ప్రజాసంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇస్కాల గ్రామానికి చెందిన చాకలి లింగస్వామిని అతికిరాతకంగా చంపిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలన్నారు. మృతుని కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు 5 ఎకరాల భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా మృతుని భార్యకు ప్రభుత్వ ఉద్యోగ్యం కల్పించాలన్నారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా అందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. మృతుని కుటుంబానికి ప్రజాసంఘాలు అండగా ఉంటాయని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, వెంకటేశ్వర్లు, పెద్ద మద్దిలేటి, లింగస్వామి, మధు, బస్తిపాటి మౌలాలి, రామాంజనేయులు, లింగమూర్తి, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు





**ఆదోనిలీగల్, జూలై21, ప్రభాతవార్త;**

ఆదోని పట్టణంలోని టీజీఎల్ కాలనీలో వెలిసిన సాయిబాబా ఆలయంతో పాటు అన్ని సాయిబాబా ఆలయాల్లో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. వేకువజామున 5 గంటలకు స్వామివారికి మేలుకొలుపు, కాకడ హారతి, పంచామృతాభిషేకం, ఉదయం 7 గంటలకు మహా మంగళహారతి తీర్థ ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు విశేషంగా పాల్గొని సాయిబాబాకు కాయ, కర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు బాబావారి సత్సంగం చెప్పారు. అనంతరం మధ్యాహ్నం హారతి ఇచ్చి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 6;30 గంటలకు సాయంకాల హారతి ఇచ్చి రాత్రి 9 గంటలకు సేజ్ హారతి ఇచ్చి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, భక్తులు వీరస్వామి, టి.జి.రాంప్రసాద్, డివివి ప్రసాద్, షిర్డీ సాయి సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలి




**ఆదోనిలీగల్, జూలై21, ప్రభాతవార్త;** కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కె.అజయ్‌బాబు, జిల్లా సహాయ కార్యదర్శి ఓ.బి.నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి బి.వెంకన్న, జిల్లా సమితి సభ్యులు హుసేని అన్నారు. ఈ మేరకు ఆదివారం స్థానిక ఏఐటీయూసీ ఆఫీసు బేరర్స్ అనుబంధ కార్మిక సంఘాల ముఖ్య సమావేశాన్ని ఏఐటీయూసీ పట్టణాధ్యక్షులు వై.టి.భీమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొని వారు మాట్లాడారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వంకార్మిక సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. గతంలో చంద్రన్న బీమా పథకం ద్వారా భవన నిర్మాణ కార్మికులకు అందించిన సంక్షేమ పథకాలను గత ప్రభుత్వం ప్రకటించి కార్మికులను మోసంగించిందన్నారు. ఆ పథకాన్ని లక్షలాది మంది భవన నిర్మాణరంగం పై ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు అన్ని రకాల బీమా సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలన్నారు. అలాగే అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇప్పించాలన్నారు. గత ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేస్తామని ఉద్యోగులను మోసం చేసిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి ఉద్యోగులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యులు షేక్షావలి, లక్ష్మినారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బేల్దారి రాము, యల్లప్ప, తాయన్న, మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు కోసిగి ఈరన్న, హమాలీ సంఘం నాయకులు దేవా తదితరులు పాల్గొన్నారు.

## జవాన్ మృతదేహానికి నివాళ్లు అర్పించిన చల్లా కుటుంబం

**అవుకు, జూలై 21, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని జూనుంతల గ్రామానికి చెందిన సిఐఎస్‌ఫ్‌లో పనిచేసు ్తన్న వెంకటేష్ అనే జవాన్ గన్‌మిస్ ఫైర్ అయి మరణించిన సంగతి తెలిసిందే. జవాన్ మృతదేహాన్ని స్వగ్రామమైన జునుంతలకు తీసుకువచ్చిన విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు చల్లా సూర్యప్రకాష్‌రెడ్డి అవుకు మండలాధ్యక్షులు చల్లా రాజశేఖర్, వైఎసా ్సర్‌సీపీ ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి ఆదివారం జవాన్ మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళ్లు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తమప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈకార్య క్రమంలో రెవిన్యూ అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీశైలం(ప్రాజెక్టు, జూలై 21, ప్రభాతవార్త

శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)ఆదివారంనాడు శ్రీ సుముఖి నృత్యాలయం, హైదరాబద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహికవాహన, లింగాష్టకం, హరహర శంభో, శవపంచాక్షరీస్తోత్రం, దేవిస్తుతి, అర్ధనారీశ్వర శతకం తదితర గీతాలకు కె. శ్రీమనస్వినీ, హిమశ్రీ, భువనశ్రీ, శ్రీలేఖ, దివ్య, శ్రీకంఠ, విజయశ్రీ, ఆరాధ్య, రేవతి, సహస్ర తదితరులు నృత్య ప్రదర్శన చేసారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామి అమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.



## వైభవంగా శ్రీగిరిక్షేత్రంలో గురుపౌర్ణమి వేడుకలు



**ఆస్పరి, జూలై 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బిణిగేరి గ్రామ కొండల్లో వెలసిన శ్రీగిరిక్షేత్రంలో గురుపౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం ఆలయంలో స్వామివారికి



పుష్పాభిషేకం, ఆకుపూజ, పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, మహా మంగళ హారతి తదితర పూజలు నిర్వహించారు. అనంతరం వాతాత్రిమూర్తి స్వరూపుడైన గురువు శ్రీనివాసనయన, రమాదేవి దంపతులకు స్వహాస్తాలతో సుగంధ ద్రవ్యములతో గురువుకు భక్తులు స్నానం, పాలాభిషేకం చేశారు. అదేవిధంగా గురువుకు నూతన వస్త్రాలు ఇచ్చి దర్శనం చేసుకున్నారు. గురుపౌర్ణమి నాడు గురువును దర్శించుకుంటే సర్వరోగాలు నయమై మంచి జరుగుతుందన్నారు. అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవీంద్రబాబు, సుధ, శేషాద్రినాయుడు, వీరేష్, తలారి భీమన్న, నాగరాజు, రంగన్న, ధర్మరాజు, తలారి సూరి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ట్యాంకులు శుభ్రం..

**తుగ్గలి, జూలై 21, ప్రభాతవార్త**



మండల పరిధిలోని పెండేకల్లు గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ లీలావతి ఆద్వర్యంలో విద్యుత్ వీధిదీపాలు ఏర్పాటు చేయడం జరిగిందని, తాగునీటి ఓవర్ ట్యాంకులు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లి డంపింగ్ యార్డులను శుభ్రం చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పెండేకల్ సర్పంచ్ లీలావతి మాట్లాడుతూ వర్షాకాలం ఇటీవల ఎడతెరపు లేకుండ కురుస్తున్న వర్షాలకు అంటువ్యాధులు ప్రబల కుండ నిత్యం ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజలు సామాజిక భాధ్యతగా తమ పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అలాగే గ్రామస్తులకు రక్షిత మంచినీరు అందించడమే లక్ష్యంగా ఓవర్ ట్యాంకులను శుభ్రం చేసి మంచి నీటిని అందించడం జరుగుతుంద న్నారు. పలుచోట్ల చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేయడం జరిగిందన్నారు. పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని పరిసరాల పరిశుభ్రత పాటించినట్లయితే దోమల వల్ల కలిగే వ్యాధులకు చెక్ పెట్టవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## చదువు నేర్పిన గురువుకు ఘనసన్మానం

**తుగ్గలి, జూలై 21, ప్రభాతవార్త**

చదువు నేర్పిన గురువును సన్మానించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని పూర్వపు విద్యార్థులు రాధమ్మ, బిలాలెప్ప, కె శ్రీనివాసులు, జి రాజు, మధుసూదన్‌గౌడ్‌లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్ హైస్కూల్‌లో 2000-05 సంవత్సరంలో 6 నుండి 10వ తరగతి పూర్తి చేసిన పూర్వపు విద్యార్థులు సుమారు 20ఏళ్ల తర్వాత గతవారం 14న ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఆ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి తెలుగు ఉపాధ్యాయురాలు సువర్ణ రాకపోవడంతో ఎలాగైనా తమ ఉపాధ్యాయురాలిని సన్మానించాలన్న ఒక దృడ సంకల్పంతో వారు కర్నూలు పట్టణంలో నివాసముంటున్నారన్న విషయాన్ని తెలుసుకుని ఆమె స్వగృహానికి వెళ్లి ఉపాధ్యాయురాలు సువర్ణ స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు సువర్ణ మాట్లాడుతూ శతాబ్దాలు గడిచినా విద్యార్థులు తమపై చూపుతున్న ఆదరణ, అభిమానం మరువలేనివన్నారు. వారి ప్రేమానురాగం ముందు ఏది వెలకట్టలేమని అన్నారు. పూర్వపు విద్యార్థులు మాట్లాడుతూ విద్యతో పాటు విలువలతో కూడిన జీవితాన్ని అందించిన గురువు ఎల్లప్పుడు రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



## కన్నులపండుగలా గురుపౌర్ణమి వేడుకలు

**ఆదోని రూరల్, జూలై 21, ప్రభాతవార్త**



మండల పరిధిలోని బైచిగేరి క్రాస్ రోడ్డులో ఉన్న సాయిబాబా దేవాలయంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగలా జరిగాయి. ఉదయం స్వామి వారికి పాలాభిషేకం, ప్రత్యేక అలంకరణ, మహామంగళారతి, హోమపూజ, సత్సంగము తదితర పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. గురుపౌర్ణమి కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో దేవాలయం కిక్కిరిసిపోయింది.

## సిఐ హనుమంతప్పకు ఘన సన్మానం



**ఆస్పరి, జూలై 21, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆస్పరితో పాటు గ్రామాల్లో అల్లర్లు లేకుండా ప్రశాంతంగా మొహరం వేడుకలను నిర్వహించిన ఒదుకు ముస్లిం మతపెద్దలు కులసంఘాలు, వివిధ పార్టీ నాయకులు అప్‌గ్రేడ్ పోలిస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిఐ హనుమంతప్పను శాలువాకప్పి పూలమాలతో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, జడ్పిటిసి దొరబాబు, వైస్ ఎంపిపి తనయుడు ప్రకాష్ యాదవ్, ఎంపిటిసి భర్త తిమ్మప్ప, టిడిపి మాజీ మండల కన్వీనర్ తిమ్మన్న, టిడిపి నాయకులు సంజన్న తదితరులు మాట్లాడుతూ మొదటిగా ఆస్పరిపోలిస్ స్టేషన్‌లో సిఐగా బాధ్యతలు చేపట్టిన హనుమంతప్పను ప్రజలు మరచిపోరన్నారు. నాలుగు నెలల కాలంలో శాంతిభద్రతలు, ఎన్నికలు నిర్వహణ, మొహరం వేడుకలను ఎలాంటి అల్లర్లు లేకు ఒడా ప్రశాంతంగా సాగించాడన్నారు. ఆయన చేసిన సేవలు మండలానికి ఎంతో మేలన్నారు. ఇప్పటివరకు పోలిస్ స్టేషన్‌లో ఏఎస్ఐలకు దక్కని గౌరవం సిఐకు దక్కిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల కన్వీనర్ రామాంజినేయులు, చంద్రశేఖర్, రంగన్న, గోవిందు, అంజి, ఆలిభాష, డా. రఘు మతపెద్దలు తన్వీర్ అహ్మద్, గఫూర్, మాబుసాబ్, నబిసాబ్ తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లిలో జరుగు రైతు సమ్మేళనమును విజయవంతం చేయండి



**ఆలూరు, జూలై 21, ప్రభాతవార్త :** ఏపి రైతుసంఘం ఆద్వర్యంలో ఈనెల 28, 29, 30వ తేదీల్లో మదనపల్లిలో జరుగు రైతు సమ్మేళనమును విజయవంతం చేయాలని ఏపి రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం, జిల్లా కార్యదర్శి పంపన్నగౌడ్‌లు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ఏపి రైతుసంఘం తాలుక జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన జగన్నాథం, పంన్నగౌడ్‌లు మాట్లాడుతూ దేశం, రాష్ట్రంలో ఎదుర్కొంటున్నటువంటి రైతాంగ సమస్యల పట్ల కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, రైతులకు ఖరీఫ్‌లో ఇన్సూ రెన్స్ విడుదల చేయాలని, ఆలూరు ప్రాంతంలో జింకల పార్కును ఏర్పాటు చేసి నకిలీ విత్తనాలను అరికట్టాలని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, దళారుల చేతిలో రైతులను మోసం చేస్తున్నటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు అప్పుల భాదతో ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మదనపల్లిలో జరుగు శిక్షణ తరగతులకు జాతీయ రైతుసంఘం నాయకులు వివిధ ప్రొఫెసర్లు, మేధావులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశానికి రైతుసంఘం మండల కార్యదర్శి గోపాల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కౌలుదారుల జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, బికెయంయు వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్, సిపిఐ మండల కార్యదర్శి రామానుజన్, రైతుసంఘం మండలాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రంగన్న, ఆంజనేయ, అధ్యక్షులు శివ, ఏఐటిసి బలగొండ మండల కార్యదర్శి రంగన్న, వివిధ మండలాల రైతుసంఘం నాయకులు పాల్గొన్నారు.

## యువత క్రీడారంగంలో రాణించాలి

**నందికొట్కూరు, జూలై 21, ప్రభాతవార్త:**



యువత క్రీడారంగంలో రాణించి మంచి గుర్తింపు పొందాలని రాష్ట్ర టీడీపి లీగల్ సెల్ కార్యదర్శి న్యాయవాది జాకీర్ హుస్సైన్ తెలిపారు. పట్టణంలో శ్లోకా స్కూల్ సమీపంలోని క్రీడా మైదానంలో నిర్వహించిన బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో విజేతలుగా గెలుపొందిన విన్నర్స్ జట్‌కు రూ.10 వేలు, రన్నర్స్ జట్‌కు రూ.ఏడు వేలు నగదును ఆయన ఆదివార ం అందజేశారు. క్రీడా పోటీలు స్నేహా పూరిత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగులుగా గుర్తించాలి ఏపిఎస్ఈబి సర్వీసు రెగ్యులేషన్ ప్రకారం

**- యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు దేవేంద్రప్ప**



**ఆలూరు, జూలై 21, ప్రభాతవార్త**

విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న అందరిని విద్యుత్ ఉద్యోగులుగా గుర్తించి ఏపిఎస్ఈబి సర్వీసు రెగ్యులేషన్స్ ప్రకారం అసిస్టెంట్ లైన్‌మెన్‌గా పదోన్నతి కల్పించి న్యాయం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు దేవేంద్రప్ప, కార్యదర్శి నాగేంద్రప్పలు కోరారు. ఆదివారం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) ఎమ్మెల్యే విరుపాక్షిని కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఎనర్జీ అసిస్టెంట్(జెఎల్ఎం గ్రేడ్-2) అందరికి ఏపిఎస్ఈబి సర్వీసు రెగ్యులేషన్స్ వర్తింప చేసి అసిస్టెంట్ లైన్‌మెన్(ఏఎల్ఎం) ప్రమోషన్ కల్పించాలని కోరారు. విద్యుత్ సంస్థలో 2019 అక్టోబరు 2న 7329మంది ఎనర్జీఅసిస్టెంట్ (జెఎల్ఎం గ్రేడ్-2)లుగా విద్యుత్ శాఖ నోటిఫికేషన్ ద్వారా నియమించబడ్డామన్నారు. సంస్థలో ఆపరేషన్ అండ్ మెయిన్‌టేనెన్స్(ఓఅండ్ఎం) రెగ్యులర్ ఉద్యోగులు నిర్వర్తించే అన్ని విధులను మేము కూడానిర్వహిఇస్తూ వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తున్నామన్నారు. విధి నిర్వహణలో రాష్ట్రవ్యాప్తంగా తోటి ఎనర్జీ అసిస్టెంట్లు 270మందికి పైగా ప్రాణాలు కోల్పోయి మరియు 150మంది వరకు అంగవైకల్యం పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సంస్థలో నాలుగున్నరేళ్ల నుండి విధులు నిర్వహిస్తున్నప్పటికీ నేటి విద్యుత్ సంస్థ రెగ్యులర్ ఉద్యోగులుగా పరిగణించకుండ తీవ్ర జాప్యం చేస్తూ మమ్మల్ని ఆందోళనకు గురి చేస్తున్నారని వారు వాపోయారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ కలందర్, జెఎల్ఎం సుంకప్ప, బసవరాజు, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందించాలి



**ఆదోని రూరల్, జూలై 21, ప్రభాతవార్త**

విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఎస్‌టియు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి సుంకన్న అన్నారు. ఆదివారం స్థానిక ఎస్‌టియు భవన్‌లో సీనియర్ నాయకుడు అంగడి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన ప్రధానోపాధ్యాయుడు సత్యన్న మాట్లాడుతూ పాఠశాల విద్యావ్యవస్థ గందరగోళానికి కారణమైన జీఓనంబర్ 117ను తక్షణమే రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. పాఠశాల అకాడమిక్ క్యాలెండర్‌ని వెంటనే విడుదల చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులను గందరగోళానికి గురి చేయకుండ ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని పరీక్షలు ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగు మాధ్యమంలో కూడా రాసే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుని అధికారికంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా ఆర్థిక కమిటీ సభ్యుడు రామాంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్ బాబు, సీనియర్ నాయకులు హోన్నూరు వలి, గాదిలింగప్ప, రాము, భాస్కర్, మహ్మద్, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కార్యదర్శిగా మీనిగ రామక్రిష్ణ ఎన్నిక

**నందికొట్కూరు, జూలై 21, ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ వాల్మీకి(బోయ)సంఘం నంద్యాల జిల్లా కార్యదర్శిగా ఈనిగ రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లుగా జనరల్ సెక్రటరీ జక్కుల శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు మీనిగ రామకృష్ణ ఆత్మకూరు తాలుకాలో వాల్మీకుల సమస్యలపై పోరాడుతున్నాని సంఘం ఆయన సేవలు జిల్లా వరకు కొనసాగాలని ఎంపిక చేయడం జరిగిందన్నారు. అనంతరం మీనిగ రామకృష్ణ మాట్లాడుతు వాల్మీకి రాష్ట్ర నాయకత్వం తనపై పెటి ్టన భాధ ్యతను ఆల్మీకి జాతి అభ్యుధయానికి పాటుపడుతానని అలాగే వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని పోరాడుతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్మీకి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసమహర్షికి విశేష పూజలు



**శ్రీశైలంప్రాజెక్టు, జులై 21, ప్రభాతవార్త**

గురుపౌర్ణమిని పురస్కరించుకోని ఉదయం ఆలయప్రాంగణంలోని అక్కమహాదేవి-హేమారెడ్డి మల్లమ్మ మందిరం వద్ద దక్షిణామూర్తిస్వామివారికి మరియు వ్యాసమూర్తికి విశేషపూజలు జరిపించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముందుగా పూజా సంకల్పం పఠించబడింది. తరువాత మహగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత దక్షిణామూర్తి మరియు వ్యాసమహర్షి చిత్రపటాలకు షోడవోపచార పూజలు జరిపించబడ్డాయి. కాగా ఒకరాశిగా ఉన్న వేదాన్ని నాలుగు విభాగాలుగా చేసి లోకానికి అందించిన వ్యాసమహర్షి కారణజన్ముడు. వ్యాసమహర్షి అసలు పేరు కృష్ణద్వేపాయనుడు వేదాలను నాలుగు విబాగాలుగా విభజించి లోకానికి అందించిన కారణంగా ఆయనకు వేదవ్యాసుడు అనే పేరు ప్రసిద్దమైంది. అదే విధంగా లోకోద్దరణ కోసం వ్యాసమహర్షి పద్దేనిమిది పురాణాలను కూడా రచించాడు. లోకంలో ఉండే ప్రతీ విషయాన్ని కూడా వ్యాసమహర్షి తన సాహిత్యంలో పేర్కొన్నాడని చెబుతారు. అందుకే ఆయన చెప్పని విషయాలు ఏవీ లోకంలో కనబడవనే భావన ఎంతో ప్రసిద్దం. ఈ కార్యక్రమంలో అర్చకస్వాములు, వేదపండింతులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీమఠానికి రూ.3 లక్షలు విరాళం

**మంత్రాలయం, జూలై 21, ప్రభాతవార్త:**

ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి ఇద్దరుభక్తులు రూ.3 లక్షలు విరాళం ఇచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు ఆదివారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు బెంగళూరుకు చెందిన భక్తురాలు శ్రీమతి లక్ష్మి అగ్నిహోత్రి రూ.2లక్షలు, వసంత్ పాటిల్ అనే భక్తుడు రూ.లక్ష మొత్తం మూడు లక్షలు విరాళం సమర్పించినట్లు పేర్కొన్నారు. ఇద్దరు భక్తులు ఉచిత అన్నదానానికి విరాళం అందించారన్నారు. వీరిని శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించినట్లు తెలియజేశారు.

# బనగానపల్లెలో ఘనంగా.. గురుపౌర్ణమి వేడుకలు

- గురుపౌర్ణమి శోభను సంతరించుకున్న సాయిబాబా ఆలయాలు
- వేకువజాము నుంచి భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు
- ఆలయాల కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన వితరణ





**బనగానపల్లెరూరల్, జూలై 21, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంతోపాటు మండలంలో గురుపౌర్ణమి వేడుకలను అత్యంత వైభవంగా ఆదివారం నిర్వహించారు. ఈ మేరకు వేకువజాము నుంచే సాయిబాబా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అదే విధంగా గురుపౌర్ణమి సందర్భంగా ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులు సాయిబాబాకు పాలాభిషేకం నిర్వహించారు. గురువుకు సమాజంలో అత్యుత్తమ స్థానం ఇవ్వడం సాంప్రదాయంలో భాగంగా వస్తుంది. గురువును బ్రహ్మ, విష్ణు, మహేశ్వరునిగా పూజించడమనేది ఆనవాయితీ. అజ్ఞానం, అంధకారాన్ని పోగొట్టి విజ్ఞాన జ్యోతులు వెలిగించే వ్యక్తే గురువు. విద్యాబుద్ధులు నేర్పి వికాసం వైపు నడిపే మహోన్నత వ్యక్తి గురువు. ఆషాఢ మాసంలో వచ్చే పౌర్ణమిని గురుపౌర్ణమిని నిర్వహించడం ఆచారం. అలాగే వేదాలు రచించిన వ్యాసుడు జన్మించిన రోజుగా ప్రజల నమ్మకం. జగతిని జాగృతపరిచిన గురుదేవులను నేడు పూజించడం ఆనవాయితీ. ఈ మేరకు బనగానపల్లె పట్టణంలోని ప్రధాన సాయిబాబాబా ఆలయాలకు భక్తులు వేకువజాము నుంచే బారులుతీరి ప్రత్యేక పూజలు చేయడంతో సాయిబాబా ఆలయాల్లో, రవ్వలకొండ పై వెలసిన శ్రీశ్రీశ్రీ వీరప్పయ్యస్వామి దేవస్థానంలో గురుపౌర్ణమి శోభ సంతరించుకుంది. అలాగే అవుకు రహదారిలోని ఎస్సార్బీసీ సమీపంలో గల సాయిబాబా మందిరం, పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం, యాగంటిపల్లె ప్రధాన రహదారిలోని శ్రీ సాయిబాబా ఆశ్రమాల్లో ఆయా ఆలయ కమిటీల వారు ఉదయం నుంచే భక్తులచేత సాయిబాబా విగ్రహాలకు పాలాభిషేకం చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా పట్టణ శివార్లలోని హట్టిమునిస్వామి దేవస్థానంలో ఆలయ నిర్వాహకులు దొంతా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భక్తులు వ్యాసమహర్షి చిత్రపటానికి పూలమాలలువేసి తమ భక్తిప్రపత్తులు చాటుకున్నారు. ఈ మేరకు దేవస్థానంలో గీతాపారాయణం గావించి పూజ్య గురువులు, ప్రముఖ గీతా ప్రవచకుడు రామశేషయ్యకు సముచిత రీతిగా సన్మానించి ఆయన పట్ల తమకున్న భక్తిభావాన్ని చాటుకున్నారు. అదే విధంగా అన్ని ఆలయాల వద్ద ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అక్కడికి వచ్చిన భక్తులకు అన్నదాన వితరణ గావించారు.

## మహిళ ఆత్మహత్య



**నందికొట్కూరు, జూలై 21, ప్రభాతవార్త:** పట్టణంలోని లింగంవీధిలో షేక్ సహేరాభాను (25) అనే మహిళ ఉరివేసుకొని ఆత్యహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే నందికొట్కూరుకు చెందిన శేక్ హుశ్సేన్‌తో మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు గ్రామానికి చెందిన షేక్ సహేరాభానుతో వివాహం జరిగింది. వీరికి ఒక సంతానం. శేక్.హుశ్శన్ ఇటీవలే బ్రతుకు తెరువు నిమిత్తం సౌదికి వెళ్ళాడు. అత్తమామలతో ఉన్న సహేరాబాను ఆదివారం ఉదయం ఉరి వేసుకొని మృతి చెందింది. ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు మృతదేహాన్ని సంధర్శించి వివరాలు సేకరించారు. మృతురాలి తండ్రి మాసుంబాష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. నలుగురిపై కేసు నమోదు చేసినట్లుగా పోలీసులు తెలిపారు.

## దూదేకుల సంఘం నుండి అనాథ పిల్లలకు.. ఆర్థిక సహాయం..

**- అనాథ పిల్లల కోసం రాజకీయ నాయకులు,ప్రజాసంఘాలు ముందుకు రావాలి**

**ఆలూరు, జూలై 21, ప్రభాతవార్త**

ఆలూరు నియోజకవర్గంలోని హాలహర్వి మండలం గూళ్యం గ్రామంలో పింజారి కాశీంసాబ్,శేఖమ్మ దంపతులకు ముగ్గురు అమ్మాయిలు సంతానం వారిలో ఆశాబీ 15సం॥లు వికలాంగురాలు,సబియా 10సం॥లు,ఆఫ్రిన్ 8సం॥లు అయితే తండ్రి కాశీంసాబ్ గత నాలుగేళ్ల క్రితం అనారోగ్యం కారణంగా మృతిచెందారు. అప్పటి నుండి ఆమె పిల్లలతో కూలిపని చేసుకుంటూ జీవనం సాగించేది. తల్లి కూడా అనారోగ్యం కారణంగా మృతిచెందడంతో ముగ్గురు అమ్మాయిలు అనాథలుగా మిగిలారు. ఈ ముగ్గురు జీవనం సాగించేందుకు చాలా కష్టంగా ఉందని పిల్లలు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని వారి బంధువుల ద్వారా విషయం తెలుసుకున్న దూదేకుల సంఘం ప్రెసిడెంట్ మహబూబ్ భాషా స్పందించి గూళ్యం గ్రామానికి దూదేకుల సంఘం పెద్దలతో కలిసి ఆ గ్రామానికి చేరుకుని అక్కడున్న గ్రామ పెద్దలతో అనాథ పిల్లలకు రూ.25వేలు నగదు,50కేజీల బియ్యం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మన జిల్లాలో ఇలాంటి సంఘటనలు ఎక్కడ జరిగినా వారిని ఆదుకునేందుకు దూదేకుల సంఘం ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. ఈ అనాథ పిల్లల ముందు భవిష్యత్తు కోసం ఉన్నత చదువులకు తమవంతు కృషి చేస్తామని వారికి ప్రతి రంజాన్ పండుగకు కొత్త దుస్తులు,ముగ్గురు పిల్లలకు ఉన్నత చదువులు కల్పిస్తామన్నారు. అలాగే ప్రభుత్వం,రాజకీయ నాయకులు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంధ సంస్థల నాయకులు ఈ అనాథలను ఆదుకునేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం నాయకులు నూర్ భాషా, ఇమామ్,కాసీం,సిద్దయ్య,మస్తాన్,అడ్వకేట్ షేక్షావలి, మాభాషా, వలిసాబ్,షేక్షావలి, ఉసేన్‌సాబ్,కోఆప్షన్‌మెంబర్,దూదేకుల సంఘం హొళగుంద మండల అధ్యక్షులు సాయిభేష్,బడేసాబ్, ఉసేన్‌పీరా,యల్లప్ప,గ్రామ పెద్ద బసవరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**- బారులు తీరిన భక్తులు**



**ఎమ్మిగనూరు క్రైం జూలై, 21 ప్రభాతవార్త:** గురుపౌర్ణమి పురస్కరించుకుని ఎమ్మిగనూరు పట్టణంలో వెలసిన సాయిబాబా ఆలయాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. సాయిబాబా ఆలయాల్లో వివిధ పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. బాబా దర్శనం కోసం వేకువజాము నుంచే భక్తులు బారులు తీరారు. ఉదయం 6 గంటల నుంచి సాయి మందిరాల్లో వేడుకలు ప్రారంభమయ్యాయి. గురుపూజ మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. సాయినాథ ఆలయంలో బాబాకు ఆలయ ఆర్చకులు పంచామృతాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. మహిళా బృందం పాడిన గీతాలు, చిన్నారుల భరతనాట్యం నృత్యాలు భక్త జనంలో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించాయి. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. బాబాను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఆన్నదాన కార్యక్రమం కూడ ఏర్పాటు చేయడం జరిగింది.



## దేవరగట్టులో వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు



**హొళగుంద, జూలై 21, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర సన్నిధిలో గురుపౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. అర్చకులు పంపన్నస్వామి, మహేష్‌స్వామిలు మాలమల్లేశ్వర స్వామికి అభిషేకం, బిల్వార్చన,బండారు అర్చన,అమ్మవారికి కుంకుమార్చన,ఆకుపూజ తదితర పూజలు నిర్వహించారు. భక్తులు,మహిళలు కుంకుమ బండారు అంటిస్తూ గిరిపైకి ఎక్కారు. విచ్చేసిన ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదానం చేశారు. ఈ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే జయసూర్య



**పాములపాడు, జూలై 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని జూటూరు గ్రామ సమీపంలో నాగసాయి ఆశ్రమం నందు జరిగిన గురుపౌర్ణమి వేడుకలో నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య పాల్గొన్నారు. ఆదివారం గురుపౌర్ణమిని పురష్కరించుకొని నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జయసూర్య పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిఒక్కరు అధ్యాత్మిక భావాలను పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు రామానందస్వామి ఎమ్మెల్యే జయసూర్యను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు పలసాని మహేశ్వర్‌రెడ్డి, మద్దిలేటి, అబ్దుల్ హాఫీజ్, హరిప్రసాద్, ఆదినారాయణ తదితరులున్నారు.

## వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు



**పత్తికొండ, జూలై 21, ప్రభాతవార్త**

పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో గురుపౌర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులు ఉదయం 7గంటల నుంచి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా సాయినాథుడిని అలంకరించి పూజించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయిభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. మద్యాహ్నం ఒంటిగంటకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురుపౌర్ణమి కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## చెరువును తలపిస్తున్న వైయస్ నగర్‌రోడ్డు



**నంద్యాల, హస్పటల్, జూలై 21ప్రభాతవార్త**

నాటి మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి గారాల కాలనీ అయిన వైయస్ నగరు చెరువును తలపిస్తుంది. రోడ్డు మొత్తం గుంతల మయం కావడముతో చిన్న పాటి వర్షానికే చెరవులా కనిపిస్తున్నాయి. ఈ మార్గాన ప్రయాణము చేయాంటే నరకమును తలపిస్తుంది. వైయస్‌నగరులోనగరుకు వెల్లాలంటే ముందుగా నందమూరి నగరు దాటాలి. ఇద్దరు ప్రదడాన నాయకుల పేరుతో ఉన్న నంద్యాల పట్టణంలోని రెండు కాలనీల దుస్తితి చూస్తే కడు దయనీంగా మారింది. నాటి యన్‌టిఅర్‌పేరున నందమూరి నగరు, అలాగే స్వర్గీయ వైయస్ పేరున వైయస్ నగరుగా వీటికి నామకరహు అయితే చేశారు కాని అ పేర్ల మీద ఉన్న కాలనీలకు దుస్తితి చూస్తే కడుదయనీయంగా మారింది. అసలు అ కాలనీకు అ పేర్లు ఎందుకు పెట్టారు .కనీసము వారి పేర్ల కోసమైన వాటిని బాగా చేయాలి కదా.

## వైభవంగా శ్రీగిరిక్షేత్రంలో గురుపౌర్ణమి వేడుకలు

**ఆస్పరి, జూలై 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బిణిగేరి గ్రామ కొండల్లో వెలసిన శ్రీగిరిక్షేత్రంలో గురుపౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఆది వారం ఉదయం ఆలయంలో స్వామివారికి పుష్పాభిషేకం, ఆకుపూజ,పంచామృతాభిషేకం,రుద్రాభిషేకం,మహా మంగళ హారతి తదితర పూజలు నిర్వహించారు. అనంతరం వాతాత్రిమూర్తి స్వరూపుడైన గురువు శ్రీనివాసనయన,రమాదేవి దంపతులకు స్వహాస్త్రాలతో సుగంధ ద్రవ్యములతో గురువుకు భక్తులు స్నానం,పాలాభిషేకం చేశారు. అదేవిధంగా గురువుకు నూతన వస్త్రాలు ఇచ్చి దర్శనం చేసుకున్నారు. గురుపౌర్ణమి నాడు గురువును దర్శించుకుంటే సర్వరోగాలు నయమై మంచి జరుగుతుందన్నారు. అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవీంద్రబాబు,సుధ,శేషాద్రినాయుడు,వీరేష్,తలారి భీమన్న,నాగరాజు,రంగన్న,ధర్మరాజు,తలారి సూరి తదితరులు పాల్గొన్నారు.

